



షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక







సంపుటి : 3 సంచిక : 80 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 25 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 80 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 25 March 2026 PAGES : 8 PRICE : 3/-


## ఇరాన్‌తో యుద్ధం.. 1987లోనే యాడ్ ఇచ్చిన ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 25)

"తనకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చని నౌకలకు గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిలిటరీ రక్షణ కల్పిస్తోంది. తమకు అవసరం లేని చమురు రవాణాకు సహకరిస్తోంది. ఈ ప్రక్రియ నుంచి లబ్ధి పొందే దేశాలు మాత్రం ఒక్క డాలర్ కూడా ఇవ్వడం లేదు. కనీసం ఒక సైనికుడిని పంపడం లేదు".. అవి ట్రంప్ మాటలు. కానీ ఆ వ్యాఖ్యలు చేసింది. 1987లో. అది కూడా 94,801 డాలర్లు చెల్లించి మూడు పత్రికల్లో అలా యాడ్ ఇచ్చారు. ▶మిగతా 2లో

# మాట ఇచ్చాం... మార్పు తెచ్చాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 25)

ఏపీలో ప్రతిష్ఠాత్మకమైన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నిన్న అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద శంకస్థాపన జరగడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు నేడు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఓ దిక్సూచి అని అభివర్ణించారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ సాధ్యమైందంటూ ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. "మాట ఇచ్చాం...

మార్పు తెచ్చాం. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశాం. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో... నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్ పై భరోసాను తీసుకువచ్చాం.

ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే... ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుంది. రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుంది. గౌరవ ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది. డబుల్ ఇంజన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోంది. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి. వచ్చే మూడేళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయి. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు" అంటూ సీఎం చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## ప్రస్తుతం సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి – మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 25)

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అక్కడ యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని.. ఇది ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారి తీసిందన్నారు. భారత్‌కు కూడా ఆందోళనకరంగా మారిందన్నారు. దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై రాజ్యసభలో మాట్లాడిన ఆయన.. ▶మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజనతో మరిన్ని అవకాశాలు: పవన్ కల్యాణ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 25)

నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ▶మిగతా 2లో

## బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 25)

కూటమి ప్రభుత్వ బీసీల సంక్షేమానికి పాటు పడుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజల కోసం దొమ్మేటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. శెట్టిబలిజల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి కృషి చేశారని కొనియాడారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వెంకటరెడ్డి స్వగ్రామంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వెంకటరెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. మంత్రి లోకేశ్ సమావేశం ముగిసిన తర్వాత కార్యక్రమానికి హాజరైన వారిని పలకరిస్తూ ఫొటోలు దిగారు. కార్యక్రమంలో విశాఖ లోక్‌సభ తెదేపా నియోజకవర్గ అధ్యక్షుడు చోడె వెంకట పట్టాభిరామ్, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, వెలగపూడి రామకృష్ణ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, గణబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనసూరి మధు తదితరులు పాల్గొన్నారు. వినతులు స్వీకరించిన మంత్రి లోకేశ్ పార్టీ కార్యాలయంలో మంత్రి లోకేశ్ సోమవారం 84వ ప్రజా దర్బార్ నిర్వహించారు. విశాఖ పరిసర ▶మిగతా 2లో

## రాజధానిలో అగ్నిప్రమాదాలపై విచారణకు హోంమంత్రి ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 25)

రాజధాని అమరావతిలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై విచారణకు ఆదేశించినట్లు ఏపీ హోంమంత్రి అనిత తెలిపారు. సోమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దాన్ని ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణం ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలు పన్నినా ఉపేక్షించేది లేదని అనిత హెచ్చరించారు.

సోమవారం రాత్రి 11 గంటల సమయంలో రాయపూడి సమీపంలో రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న మేఘా ఇంజినీరింగ్ కంపెనీ నిల్వ చేసిన పైపులకు నిప్పంటుకొని ఒక్కసారిగా మంటలు ఎగసిపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై స్థానికులు, కంపెనీ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. ఐదు అగ్నిమాపక శకటాలతోపాటు పోలీసు సిబ్బంది మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగతో మంటలు ఎగసి పడటంతో అదుపు చేయటం కష్టంగా మారింది. కొద్దిరోజుల కిందటే వెలగపూడి సమీపంలో ఎల్అండ్‌టీ కంపెనీకి చెందిన రూ.కోట్ల విలువైన హెచ్‌డీపీఈ పైపులు ఇదే తరహాలో మంటల్లో బుగ్గి అయ్యాయి.

## జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

### ఎన్నికల హామీల్లో ఇది కూడా ఒకటన్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 25)

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0' అమలు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి కుళాయి నీరు) లక్ష్యాన్ని సాకారం చేసేలా కేంద్రం, ఏపీ మధ్య ఈ ఒప్పందం జరిగింది. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హాజరుకాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ▶మిగతా 2లో

## కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది: షర్మిల




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 25)

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు. ▶మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కీలక ముందడుగు.. 50శాతం పెరగనున్న ఎంపీ సీట్లు!



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 25)

మహిళా రిజర్వేషన్ల అమలు దిశగా కేంద్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేస్తోంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల (2029) నుంచి చట్టసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన రెండు బిల్లులను ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని భావిస్తోంది. దీని కోసం ప్రభుత్వం ఒక సరికొత్త ఫార్ములాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన ప్రకారం లోక్‌సభలోని ప్రస్తుత 543 స్థానాలను 50 శాతం పెంచి, మొత్తం 816కి చేర్చనున్నారు. కొత్తగా పెరిగే 273 సీట్లను పూర్తిగా మహిళలకు కేటాయిస్తారు. తద్వారా ప్రస్తుత సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మహిళా కోటాను అమలు చేయవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. ▶మిగతా 2లో

# క్లస్టర్ లెవెల్ జీఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల పోటీలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 24)

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో అమలవుతున్న జీఎఫ్ఎల్ఎన్ (చదవడం, రాయడం, గణిత భావనల సాధన) 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో పర్యవేక్షిస్తున్న అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారంతో జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగిసింది. ఈ సందర్భంగా 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు క్లస్టర్ లెవెల్ పోటీ పరీక్షలు మండలంలోని 4 క్లస్టర్ పాఠశాలలు పెద్దారవీడు, దేవరాజుగట్టు, ఓబులక్కపల్లి, ఏనుగులదిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగాయి. మార్కాపురం జిల్లా ఎస్ఎస్సి పరీక్షల పరిశీలకురాలు, స్టేట్ జాయింట్ డైరెక్టర్ గీత ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. వీరు మండలం లోని అన్ని క్లస్టర్ పాఠశాలలను సందర్శించి ప్రశ్న పత్రాలను ఆవిష్కరించారు. పరీక్ష సందర్భంగా విద్యార్థులకు పోటీతత్వం గురించి సందేశమిచ్చి అవగాహన పరిచారు. పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు జేడీతో పాటు మండల విద్యా శాఖాధికారులు ప్రగడ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం బహుమతి ప్రధానంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ, వి కోటేశ్వరరావు, అహమ్మద్, రసూల్, క్లస్టర్ సెక్రటరీలు గొట్టం కృష్ణారెడ్డి, కుందురు వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రావు, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారుల పై దౌర్జన్యం సరైన పద్ధతి కాదు

**పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి దూషించారు**
**జిల్లా రిజిస్టర్, జాయింట్ సబ్ రిజిస్టర్**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

ప్రభుత్వ అధికారుల పై దౌర్జన్యానికి దిగటం సరియైన పద్ధతి కాదని జిల్లా రిజిస్టర్ ఆళ్ల బాలాంజనేయులు, జాయింట్ సబ్ రిజిస్టర్ 1 శ్రీనివాసరావు పేర్కొన్నారు.

స్థానిక జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తి సంతనూతలపాడు రెవెన్యూ పరిధిలోని భూమికి జిపిఏ పొంది ఉన్నారన్నారు. అయితే ప్రభుత్వ నిబంధన మేరకు ఆ జిపిఏను రద్దు చేయడం జరిగిందన్నారు. దీని పై పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టార్‌ను దూషిస్తూ పెద్ద పెద్దగా మాట్లాడటం, విధులకు ఆటంకాలు కలిగించటం సరియైన పద్ధతి కాదని హితవు పలికారు. అయితే పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి పై తాము పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

# ఇరాన్‌తో యుద్ధం.. 1987లోనే యాడ్ ఇచ్చిన ట్రంప్

అప్పుడు ఆయన వయసు 41.ప్రస్తుతం ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతోన్న వేళ.. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం ట్రంప్ ఇచ్చిన వాణిజ్య ప్రకటనలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అమెరికా డబ్బుతో జపాన్ ఇతర దేశాల ప్రయోజనాలు కాపాడుతున్నారని నాటి అమెరికా నాయకత్వంపై విమర్శలు చేశారు. ఆ తర్వాత ఏడాది గార్డియన్ పత్రికతో మాట్లాడుతూ.. ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకోవడం గురించి ప్రస్తావించారు. ఖర్గ్.. ఇరాన్‌లోని అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్. ప్రస్తుత ఘర్షణల్లో అమెరికా దానిని స్వాధీనం చేసుకొనే యోచనలో ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.అయితే ట్రంప్ మాటలను అప్పట్లో ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. కానీ ఆయన మాత్రం ఇరాన్ గురించి వ్యాఖ్యలు చేయడం మాత్రం ఆపలేదు. అప్పట్లోనే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఇరాన్‌తో ఎలా వ్యవహరించాలనే దానిపై ఒక ప్లాన్‌తో ముందుకెళ్తోన్న దేశం ఇరాక్ ఒక్కటేనని పేర్కొన్నారు. అప్పుడప్పుడు సమస్యలను పరిష్కరించడానికి వాడనప్పుడు సైనిక బలం వల్ల ఉపయోగం ఏంటని ప్రశ్నించారు.అప్పుడు చేసిన వ్యాఖ్యలే కొంచెం అటూఇటుగా ఇప్పుడు చేయడం గమనార్హం.

# ప్రస్తుతం సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి - మోదీ

భారత్‌కు హర్మూజ్ జలసంధి నుంచి కూడా చమురు నౌకలు వస్తాయని, అవి సురక్షితంగా మన పోర్టులకు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు."భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. అక్కడ చిక్కుకున్న మన వారిని సురక్షితంగా తీసుకొచ్చాం. ఇప్పటివరకు 3.75లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గల్ఫ్ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నాం. అన్ని సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కార మార్గం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజనతో మరిన్ని అవకాశాలు: పవన్ కల్యాణ్

సభ్యత్వ నమోదు, పార్టీ కమిటీలపై చర్చించారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం మోడల్‌ని మిగతా నియోజకవర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు.

# మహిళా రిజర్వేషన్లపై కేంద్రం కీలక ముందడుగు.. 50శాతం పెరగనున్న ఎంపీ సీట్లు!

**2011 జనాభా లెక్కల ఆధారంగానే..**

గతేడాది సెప్టెంబర్‌లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఆమోదించిన "నారీ శక్తి వందన్ అధినియం" ప్రకారం జనాభా లెక్కలు పూర్తయి, నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమలవుతాయి. అయితే ఈ ప్రక్రియకు చాలా సమయం పట్టే అవకాశం ఉండటంతో ప్రభుత్వం తన ప్రణాళికను మార్చుకుంది. జాప్యాన్ని నివారించేందుకు, రాబోయే జనాభా లెక్కల కోసం ఎదురుచూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. దీనికోసం రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు డీలిమిటేషన్‌కు సంబంధించిన మరో బిల్లును తీసుకురానుంది.రాజ్యాంగ సవరణకు పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ఈ నేపథ్యంలో మద్దతు కూడగట్టే బాధ్యతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా చేపట్టారు. సోమవారం ఆయన ఎన్డీయే పక్షాలతో పాటు వైసీపీ, బీజేడీ, సమాజ్‌వాదీ పార్టీ వంటి విపక్ష పార్టీలతో కూడా వేర్వేరుగా సమావేశమయ్యారు. అయితే, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఈ సమావేశానికి దూరంగా ఉన్నాయి. మహిళా కోటాలో ఓబీసీలకు కూడా ఉప-కోటా ఉండాలని కాంగ్రెస్, ఎస్పీ వంటి పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రతిపాదన అమలైతే రాష్ట్రాల వారీగా భారీగా పెరగనున్న లోక్‌సభ సీట్ల సంఖ్య**

ఈ కొత్త ప్రతిపాదన అమలైతే రాష్ట్రాల వారీగా లోక్‌సభ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 120కి, బీహార్‌లో 40 నుంచి 60కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయి. అలాగే ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరుగుతాయి. జనాభా నియంత్రణ పాటించడం వల్ల తమ ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆందోళన చెందుతున్న దక్షిణాది రాష్ట్రాల అనుమానాలను నివృత్తి చేసేందుకే, అన్ని రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతున్నట్లు ప్రభుత్వం వివరిస్తోంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్ స్థానాలు కూడా ఇదే నిష్పత్తిలో 84 నుంచి 126కి, 47 నుంచి 70కి పెరుగుతాయి. ఏప్రిల్ 4తో ముగియనున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వీలుకాకపోతే దీనికోసమే ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించే ఆలోచనలో కూడా ఉన్నట్లు సమాచారం.

# జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి సురక్షితమైన, స్థిరమైన తాగునీటిని అందించాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు" అని అన్నారు. ఇదే సమయంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జేజేఎం 2.0కు అనుమతి ఇచ్చామని తెలిపారు. "ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రధాని మోదీతో సంప్రదించారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ఆయన చేసిన ప్రతిపాదనకు ధన్యవాదాలు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన 3 కోట్ల ఇళ్లకు సురక్షిత నీటిని అందించాల్సి ఉంది" అని ఆయన వివరించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ తాజా ఎంఓయూతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించనుంది. త్వరలోనే ఏపీలోని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించుకుందామని కేంద్ర మంత్రి పాటిల్ తెలిపారు.

జల్ జీవన్ మిషన్ విజయవంతానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, దీనిని ఏపీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటి 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు చేరడం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

# బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి వినతులు అందజేశారు. తమకు వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలని ఏయూ మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు కోరారు. ఇటీవల విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో విద్యుత్తు శాఖ ఏఈఈలు, జేఎల్ఎం పోస్టులను కలిపి నోటిఫికేషన్ జారీ చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో తమ సేవలను వినియోగించుకోవాలని విశాఖ ఎయిర్‌పోర్టు పోర్టర్లు మంత్రికి వినతిపత్రం అందజేశారు. పలువురు దివ్యాంగుల వద్దకు నేరుగా మంత్రి లోకేశ్ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం రోడ్డు మార్గంలో బయలుదేరి నక్కపల్లి వెళ్లారు.

# కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ జాబ్ క్యాలెండర్ ఉంది: షర్మిల

ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు వెంటనే కేటాయించాలి

**సిపిఐ డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 24)

అర్హులైన పేదలకు ఇళ్లు మరియు ఇంటి స్థలాలు వెంటనే కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం పుల్లలచెరువు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సిపిఐ కార్యదర్శి జివి గురునాథం అధ్యక్షత వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల పేదలకు రెండు సెంట్ల భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని, అద్దె ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలకు ప్రభుత్వమే అద్దె చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. మండలంలోని చిన్న పిఆర్‌సి తండాలో నివసిస్తున్న గిరిజనులను రిజర్వ్ ఫారెస్ట్ భూముల నుంచి విముక్తి కల్పించి, రెవెన్యూ భూముల్లో ఇల్లు స్థలాల పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి భాణాల రామయ్య మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. భూమాఫియా అక్రమాలను అరికట్టాలని, సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన బీసీ వర్గాలకు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల గురవయ్య గౌడ్, దేవసూత్ మంత్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.







ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

25.03.26 బుధవారం


# అధికారం టీడీపీ పెత్తనం వైసీపీ



- ఏ కార్యాలయంలోనైనా వైసీపీ వారికే పనులు
- మంత్రి అచ్చెన్నాయుడు మాటలకు విలువివ్వని అధికారగణం
- గత ఎన్నికల్లో నేటి ఎమ్మెల్యేల ఓటమికి
- బాటలు వేసిన వారే నేడు పెత్తనం
- కష్టపడ్డ కార్యకర్తను పట్టించుకున్న దాఖలాలు కరువు
- భగ్గుమంటున్న కింది స్థాయి క్యాడర్
- నాడు వాలంటీర్లతో వైసీపీ అదోగతి
- నేడు ద్వితీయ శ్రేణి నాయకుల తీరుతో టీడీపీకి అదే గతి

4

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మార్చి 24)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా వాటన్నింటిని దాటుకుంటూ ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెట్టుబడులు తేవడం, సూపర్ సిక్స్‌లో భాగంగా చెప్పిన పనులన్నింటిని ఒక్కొక్కటిగా ప్రజలకు నెరవేరుస్తూ 2029 ఎన్నికల్లో తిరిగి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువద్దామని నిరంతరం కృషి చేస్తున్నారు. కాని కింది స్థాయిలో ఎమ్మెల్యేల వ్యవహారం, ద్వితీయ శ్రేణి నాయకుల తీరుతో కార్యకర్తలు విసుగెత్తిపోతున్నారు. కార్యకర్తలు లేకుంటే పార్టీ లేదని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి సమావేశంలో చెబుతుంటారు కాని రాష్ట్రంలో కార్యకర్తల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. మరి కార్యకర్తలు ఇంత నిరుత్సాహంలో ఉంటే రాబోయే ఎన్నికల్లో పార్టీని తిరిగి ఎలా అధికారంలోకి తెస్తారో వేచి చూడాల్సింది.....వాస్తవానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీలోని పరిస్థితుల పై షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం....!!



## ఆర్యవైశ్య మహాప్రభ ఏర్పాటుకు సన్నాహాలు

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మార్చి 24)

రామతీర్థం గంగమ్మ తిరుణాళ్ల శ్రీ హరి హర క్షేత్రం వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 31వ తేదీన చీమకుర్తిలో జరిగే మందిరాల సంబరాలలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక హరిహర క్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసే ఆర్యవైశ్య మహాప్రభ ను జయప్రదం చేయాలని గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శిద్దా రాఘవరావు నివాసము లో జరిగిన ప్రభ ఏర్పాటు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 ఏళ్లుగా ఆర్యవైశ్య (తరువాయి 5లో...)

## ప్రాణం తీసిన చెరువు...

### ఇద్దరు విద్యార్థులు మృతి

(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మార్చి 24)

మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో శివారు నందు గతంలో మట్టి కోసం తీసిన చెరువులో మంగళవారం ఐదుగురు విద్యార్థులు ఈతకు వెళ్లి వారిలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జీవనం కోసం సంవత్సరాలుగా నట్టగొల్లపాడు నుంచి చేపల జీవనోపాధికి వచ్చిన సుబ్బరాజు చేపలు పట్టుకుంటూ తన కుమారుడు మణిపాల్ ను తిమ్మన్నపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతి చదివిస్తున్నాడు. (తరువాయి 4లో...)



## కంది రైతులకు “మార్క్‌ఫెడ్” తో కష్టాలు

- కనిగిరిలో నత్తనడకన కందుల కొనుగోలు
- అల్లాడిపోతున్న రైతులు
- సొమ్ము చేసుకుంటున్న దళారులు
- ఎమ్మెల్యే ఉగ్ర, మంత్రి జనార్ధన్‌రెడ్డి రైతుల కష్టాలు తీర్చాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 24)

కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు. రైతులు పండించిన ధాన్యం అమ్ముకోలేని దుస్థితిలో ఉన్నారు. మార్క్‌ఫెడ్ నిర్లక్ష్యంతో కంది రైతుల కష్టాలు దేవునికెరుక. అకాల వర్షాలతో రైతులు భయంతో వణికిపోతున్నారు. కానీ మార్క్‌ఫెడ్ అధికారులు కందుల పట్టేందుకు గోతాలు సరఫరా



చేయకపోవడంతో సొసైటీల ద్వారా కందుల కొనుగోలు నత్తనడకను తలపిస్తున్నాయి. రైతులు మాత్రం కొనుగోలు కేంద్రాల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా ఫలితం లేని పరిస్థితి. ప్రకాశం జిల్లాలో మద్రిపూడి, పొదిలి తర్వాత కందిపంట సాగు కనిగిరి ప్రాంతంలోనే... కనిగిరి, పిసిపల్లి, వెలిగండ్ల, పామూరు మండలాల్లో 54 వేల ఎకరాల్లో కంది సాగయ్యింది. సుమారు 2,70,000 క్వింటాళ్ళ కందుల దిగుబడి వచ్చింది. కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యం కావడంతో రైతులు ప్రయివేటుగా అమ్ముకున్నారు. దళారులు రేట్లు తక్కువ చేయడంతో పాటు తరుగు ఎక్కువ తీసుకుంటూ లబ్ధి పొందుతున్నారు. కాని ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు విషయంలో అలివిగాని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. జిల్లాలో 40

5

## అన్ని రంగాలలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలి

### జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 24)

అభివృద్ధిలోనూ, అన్ని రంగాలలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులంతా కలిసి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. బాపట్ల జిల్లాలో ప్రజల తలసరి ఆదాయం బాగా పెరగడం, వ్యవసాయ ఉత్పత్తుల వృద్ధి రేటు మరింత మెరుగుపడిందని మంత్రి తెలిపారు. జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం 18.75 శాతం పెరిగేలా కలెక్టర్ చొరవ తీసుకోవడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నడూ లేని విధంగా జిల్లాలో 58 వేల ఎకరాలు అదనంగా సాగు చేయడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, సాగు, ఉత్పత్తులు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మామిడి పంటకు కవర్ తొడగడం ద్వారా కలిగే లబ్ధి పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. మే నెల 15న సాగునీరు విడుదల చేస్తామని సీఎం ప్రకటించారని, పంటల సాగుకు రైతులను సిద్ధం చేయాలని సూచించారు. పంట కాల్వల మరమ్మతు, నిర్వహణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 600 పనులు గుర్తించి, రూ.13 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఆయకట్టులో ప్రతి చివరి భూమికి నీరు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో పనిచేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. వేసవిలో పనిచేయకుండా సాగర్ నీరు విడుదల చేసే సమయంలో పనులు చేస్తే సహించబోమన్నారు. ముందస్తుగా సాగునీటి కాల్వల మరమ్మతు పనులు చేయాలని సూచించారు. పామాయిల్ పంట ప్రస్తుతం లాభసాటిగా ఉన్నందున, జిల్లాలో సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఆ ప్రాంతాలలో పామాయిల్ పంట సాగు చేయడానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. జొన్న, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణం పెరిగినందున కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర వచ్చేలా చూడాలన్నారు. రెవిన్యూ సమస్యలన్ని పరిష్కరించాలి, ముఖ్యంగా 22 ఏ నిషేధిత భూముల జాబితాలో నుంచి పట్టా భూములను తొలగించాలని మంత్రి సూచించారు. తీర ప్రాంతాలను అనుసంధానిస్తూ జాతీయ రహదారులను నిర్మించడం ద్వారా అభివృద్ధిలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం పొందనుందన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించాలని, బ్రిడ్జిల వద్ద జరిగే ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో (తరువాయి 4లో...)

# అన్ని రంగాలలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలి




















సాగునీటి, పంట కాల్వలకు ఎన్ఓసి తీసుకోవాలని, స్థానిక ప్రజల సమస్యలు పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 19 గ్రామాలలో నీటి వనరులు సరిగా లేదని గుర్తించామని, ఆ గ్రామాలలోని చేతి పంపులన్ని పది రోజుల్లో మరమ్మతులు చేయాలన్నారు. మంచినీటి పథకాలు బాగా పనిచేసేలా చూడాలి, పైప్ లైన్ ద్వారా చివరి ప్రాంతాలలోని గృహాలకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లికి వందనం పథకంలో అర్హులైన విద్యార్థులందరికీ నగదు అందేలా చూడాలన్నారు. అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. వర్షాకాలం లోపుగా స్వదేశీ దర్శన్ సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. పర్యాటక రంగానికి ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కేవలం పర్యాటక రంగంపైనే కొన్ని రాష్ట్రాలు మనుగడ సాగిస్తున్నాయని, వాటిని మార్గదర్శకంగా తీసుకుని అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముందస్తు ఆలోచన, ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారులు, బీచ్ ల అభివృద్ధితో పర్యాటక రంగం మరింత అభివృద్ధిలోకి వస్తుందనే విషయాలను గుర్తుంచుకోవాలన్నారు. అటవీ భూముల్లో చెట్లు తొలగించకుండానే కేవలం తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణంలో అభ్యంతరాలు, ఆటంకాలను సున్నితంగా తొలగించుకునేలా ప్రణాళికతో పనిచేయాలన్నారు. పరిశ్రమల స్థాపనలో సీఎం చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ లను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పంచాయితీల అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలన్నారు. ఎం ఎస్ ఎం పార్కుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ లు, తదితర పరిశ్రమల స్థాపనకు మరింత ప్రోత్సాహం అందించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లక్ష్యాలు చేరుకోవడానికి డ్వామా, పి ఆర్ అధికారులు రాత్రి, పగలు పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గోవా మాదిరిగా బాపట్ల జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. నిజాంపట్నం కోర్టు, షిప్పింగ్ హార్బర్ లు త్వరగా నిర్మిస్తే జిల్లాలో మత్స్యకారుల సమస్య తీరుతుందన్నారు. జెట్టిల సమస్య, జల సంధి వద్ద ఏర్పడిన సమస్యలన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామన్నారు. వీటిపై ఆరో తేదీలోగా డిపిఆర్ తయారుచేసి నివేదిక ఇవ్వాలన్నారు. పర్యాటక రంగానికి తలమానికగా ఉండే స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ ను రూ.97.52 కోట్లతో నిర్మిస్తుంటే ఉప్పు నీళ్లు వినియోగిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తక్షణమే పరిశీలించి సరి చేయాలని, లేకుంటే పర్యవేక్షణ అధికారి ఎక్కడికి వెళ్లినా చర్యలు తప్పవని, సదరు గుత్తేదారుడ్ని రెడ్ మార్కులో పెడతామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బీచ్ అభివృద్ధిలో భాగంగా అటవీశాఖ భూమిలో వాహనాల పార్కింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. మొక్కలు, చెట్లు లేని ఖాళీ భూమిని మాత్రమే అభివృద్ధికి కేటాయించాలన్నారు. ఆ భూమిలో తాగునీటి పైపులైను ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతించకపోవడం ఏమిటన్నారు. అభివృద్ధికి ఆటంకాలు పెట్టొద్దు అధికారులు అంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మొంథా తుపాన్ సమయంలో బాపట్ల జిల్లాలో అధిక నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్, అధికారులు బాగా పనిచేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసించారు. జల జీవన్ మిషన్ పనులు వేగంగా చేపట్టాలన్నారు. రూ.117 కోట్ల నిధులు కేటాయింపుకు అసెంబ్లీలో తీర్మానం జరిగిందన్నారు. త్వరలో నిధులు వస్తాయని, పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. టోల్ ప్లాజాల వద్ద నిర్వహణ సక్రమంగా లేదని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి అధికారుల తోడ్పాటు, సహకారం ఉండాలని సూచించారు. సమగ్ర ప్రణాళికతో పనిచేయడం ద్వారా జిల్లా ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దీంతో 13వ స్థానంలో ఉన్న బాపట్ల జిల్లా ఎనిమిదవ స్థానానికి చేరిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను రైతులకు సకాలంలో అందించడం, నిరంతరం పర్యవేక్షణ, సూచనలతో వ్యవసాయ రంగం అభివృద్ధిలోకి వచ్చిందన్నారు. అదనంగా 58 వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. తద్వారా పంటల దిగుబడి, ఆదాయ వనరులు పెరిగాయని వివరించారు. వ్యవసాయంలో వృద్ధిరేటు 18.75శాతం నమోదయ్యిందన్నారు. 20 మండలాలుగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో తొలి సమావేశం జరుగుతుందన్నారు. వాడరేవు-పిడుగురాళ్ళ జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు లేక లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆ రహదారి నిర్మాణంలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు. మన జిల్లాలోని జాతీయ రహదారులపై 20 బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, రాష్ట్రీయ రహదారులపై మరొక 79 బ్లాక్ స్పాట్స్ గుర్తించామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు "శిరోరక్ష-ప్రాణ రక్ష" కార్యక్రమాన్ని ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణం పనులు మొదలయ్యాయని కలెక్టర్ చెప్పారు. 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియ ప్రారంభించాం, వారానికి 100 చొప్పున రెండు వారాల్లో పరిష్కరించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. వాడరేవు షిప్పింగ్ హార్బర్ పనులు డీపీఆర్ దశలో ఉందన్నారు. స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరలో ముగియనున్నాయన్నారు. నిజాంపట్నం, వాడరేవు షిప్పింగ్ హార్బర్ పనులు వేగంగా పూర్తి చేయాలని శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు అన్నారు. త్వరగా పూర్తయితే మత్స్యకారులు, పర్యాటక రంగానికి తలమానికగా ఉంటుందన్నారు. ఎగుమతులు, దిగుమతులు పెరుగుతాయని, వాణిజ్య రంగం అభివృద్ధిలోకి వస్తుందన్నారు. బీచ్ ల వద్ద రిసార్ట్స్ లలో గదులు దొరకక పోవడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో బీచ్ ల వద్ద గదులు నిర్మించడానికి అవ సరమైన భూమి స్థానికులకు కేటాయించే అవకాశం పరిశీలించాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి అందించేలా చూడాలన్నారు. పామ్ ఆయిల్ పంట ఎంతో లాభసాటిగా ఉందని, ఏ ప్రాంతంలో అధిక దిగుబడి వస్తుందో పరిశీలించి రైతులను ప్రోత్సహించాలని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, విక్రయించుకోవడానికి మంచి అవకాశాలు ఉన్న విషయాలను రైతులకు తెలియజేయాలన్నారు. రైతుల వద్ద మిగిలి ఉన్న 25 మిలియన్ కిలోల బర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. కడవకుదురు, కోలలపూడి గ్రామాలలో మామిడి, పామాయిల్ పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పామాయిల్ పంట సాగు విస్తీర్ణం పెరిగేలా రైతులలో అవగాహన కల్పించాలన్నారు. కృష్ణా నది వరదలలో దెబ్బతిన్న కుటుంబాలకు నష్టపరిహారం రాలేదని, త్వరగా ఇప్పించాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంత్రిని కోరారు. జంపని షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఎం.ఎస్.ఎం.ఇ. పార్కు నిర్మించి ఔత్సాహికులు కేటాయించాలని సూచించారు. బాపట్ల మండలం అప్పికట్ల బత్తిపూడి గ్రామంలో గృహాలకు 25 సంవత్సరాలుగా తాగునీరు సక్రమంగా అందడం లేదని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు పట్టించుకోరని ప్రశ్నించారు. సాగు నీరు విడుదలకు ముందే సామూహిక ఎలుకల నివారణ మందు రైతులకు పంపిణీ చేయాలన్నారు. మురుగుంటపాడు, స్టువార్టుపురం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. సూర్యలంక బీచ్ అభివృద్ధి జరగనున్న నేపథ్యంలో భవిష్యత్తులో వాహనాల పార్కింగ్ సమస్య రాకుండా పార్కింగ్ స్థలం గుర్తించాలని కోరారు. ప్రతిరోజు మూడు వేల మంది, ప్రతి ఆదివారం 25 వేల మంది, కార్తీక మాసం వంటి పండుగ రోజులలో ఒక లక్ష 20 వేల మంది పర్యాటకులు వస్తుంటారని చెప్పారు. స్వదేశీ దర్శన్ లో కేవలం రెండు ఎకరాలను మాత్రమే కేటాయించారని, ప్రజలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని కనీసం ఎనిమిది ఎకరాలు కేటాయించాలని సూచించారు. బహుళ అంతస్తులు హోటల్స్, రిసార్ట్స్ పెరిగి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్నిశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణం తీసిన చెరువు...

## ఇద్దరు విద్యార్థులు మృతి





అదే గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మీనారాయణ తన కుమారుడు జయ చరణ్ ను ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. ఈ తరుణంలో ఒంటి పూట బడులు కావటంతో వారు మధ్యాహ్నం ఇంటికి వచ్చి మరో ముగ్గురు విద్యార్థులతో కలిసి ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. మిగిలిన విద్యార్థులు క్షేమంగా ఒడ్డుకు రాగా వారు బురదలో కూరుకుపోయి ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిందని తెలుసుకున్న స్థానికులు చెరువు వద్దకు చేరుకొని ఆ ఇద్దరు విద్యార్థులను బయటకు తీశారు. తమ పిల్లలు విగత జీవులుగా చనిపోయి ఉండటం చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు. ఒక్కసారి లేరా అంటూ గుండెలు పిండేలా ఏడ్చారు. వారి ఆర్తనాదాలు చుట్టుపక్కల వారిని కంటతడి పెట్టించాయి. పాఠశాల ఉపాధ్యాయ యాజమాన్యం, విద్యార్థుల స్నేహితులు వారిద్దరూ అలా ఉండటం చూసి కంటతడి పెడుతూ కృంగిపోయారు. విషయం తెలుసుకున్న సీఐ మల్లికార్జునరావు, ఎస్సై సురేష్ బాబు, ఎమ్మార్వో సుబ్బారెడ్డి లు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అధికారం టీడీపీ పెత్తనం వైసీపీ

రాష్ట్రంలో అధికారం టీడీపీది....కాని ఏ కార్యాలయంలోకి వెళ్ళినా వైసీపీ నేతలదే పెత్తనం....దాదాపు జిల్లా వ్యాప్తంగా ఒకటి, రెండు నియోజకవర్గాలు మినహా అన్నింటిలోనూ వైసీపీ నేతలకు రెడ్ కార్పెట్ వేసి మరీ అధికారులు పనులు చక్కబెడుతున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సైతం వైసీపీ నుంచి కండువా కప్పుకుంటే చాలు పార్టీ నమ్ముకున్న టిడిపి నేతలను కూడా పక్కనబెట్టి మరీ వారికి పనులు చేస్తున్నారు. మరి పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు కష్టపడ్డ కార్యకర్తలకు మొండి చెయ్యి చూపెడుతున్నారు. పార్టీ అధికారం చేపట్టిన తొలి నాళ్ళలో నాయకులు, కార్యకర్తలతో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు నిర్వహించిన ఓ బహిరంగ సభలో టిడిపి కార్యకర్తలు ఎవరైనా సరే పార్టీ సభ్యత్వ కార్డును మెడలో వేసుకుని వెళితే అధికారులు కార్యాలయంలోని కుర్చీలో కూర్చోబెట్టి టీ, బిస్కెట్ ఇవ్వడంతో పాటు వారికి కావాల్సిన పనులు చేసి పెడతారని పేర్కొన్నారు. కానీ వాస్తవానికి జిల్లాలో కాదు రాష్ట్రంలో కూడా ఎక్కడా మంత్రి వ్యాఖ్యలు అమలు కావడం లేదు. ఏ అధికారి కూడా కార్యకర్తకు విలువిచ్చిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు. డబ్బున్న నాయకుడు చెప్పింది లేదా వైసీపీ నాయకులకే అధికారులు బాహాటంగానే పనులు చేస్తున్నారు. నాయకులు కూడా కొంత మంది వైసీపీ నాయకులతో కుమ్మక్కై సొంత పార్టీ నేతలకే పంగనామాలు పెడుతున్నారు. ఉదాహరణకు కనిగిరి తహశీల్దార్ నియోజకవర్గ టిడిపి వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జలపాటి తిరపతయ్యను దూషించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు తరలించారంటే అధికార పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకునికే ఈ గతి పడితే ఇక సామాన్య కార్యకర్తలను అసలు అధికారులు వారి గదిలోకి కూడా రానివ్వని పరిస్థితి ఉందనేది అక్షర సత్యం. ఇదే వ్యవహారంలో కనిగిరి విఆర్ఓ ఏకంగా దివ్యాంగ నాయకుడితో రాబోయేది మా ప్రభుత్వమే....మా ప్రభుత్వం వస్తే నీ సంగతి తేలుస్తా అని వ్యాఖ్యానించాడంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా రెవెన్యూ, పోలీస్ వ్యవస్థల్లో కార్యకర్తలను పట్టించుకున్న అధికారి లేడంటే అతిశయోక్తి లేదు. కింది స్థాయి అధికారులంతా గత వైసీపీ పాలనలో పని చేసిన వారు కావడం లేదా టీడీపీ నాయకులను మచ్చిక చేసుకుని వారి నుంచి ఎమ్మెల్యే లెటర్లు తీసుకుని మరీ విధులు నిర్వహిస్తున్న వారు కావడం విశేషం. ఇదిలా ఉంటే జిల్లాలోని అధిక శాతం మంది టిడిపి ఎమ్మెల్యేలు కూడా గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేల ఓటమి చవి చూసేంత వరకు నిద్రపోమని చెప్పిన వారు, ఇప్పుడు ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తున్న వారికి టిక్కెట్టు ఇస్తే గెలిచే పరిస్థితి లేదన్న నాయకులే నేడు ఆయా ప్రాంతాల్లో పెత్తనం చేయడం పట్ల కార్యకర్తలు భగ్గుమంటున్నారు. బట్టలు చించుకుని ఎమ్మెల్యేల గెలుపు కోసం పని చేసిన తమను కనీసం పట్టించుకున్న పాపానపోలేదని కార్యకర్తలు వాపోతున్నారు. పార్టీ నమ్ముకున్న వారి కన్నా పార్టీలోకి ఏదో దురాశతో పార్టీ కండువాలు కప్పుకుని వచ్చిన వారికే నేడు పనులు చక్కబెడుతున్న పరిస్థితులున్నాయి. దీని పై కార్యకర్తలు లోలోన రగిలిపోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే నాడు వాలంటీర్ల తీరుతో వైసీపీ ఏ విధంగా అయితే ఎన్నికల్లో చతికిలపడిందో నేడు టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకుల తీరుతో వైసీపీ కి పట్టిన గతే తిరిగి తెలుగుదేశం పార్టీకి పట్టే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర పార్టీ నాయకత్వం జిల్లాలో కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం చేయకుంటే 2024 వైసీపీ ఏ విధంగా ప్రతిపక్ష హోదాకు కూడా చేరుకోలేదో అదే గతి టిడిపికి పట్టడం ఖాయం....మరి కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని రాబోయే 2029 ఎన్నికల్లో గెలిపించుకుంటారో లేక 2024 గెలిచాం ఇక చాలు అని మౌనంగా ఉంటారో వేచి చూడాల్సిందే మరి...!

# కంది రైతులకు "మార్క్‌ఫెడ్" తో కష్టాలు



కందుల కొనుగోలు కేంద్రాలున్నాయి. కానీ కనిగిరి నియోజకవర్గంలో 6 కేంద్రాల ద్వారా మాత్రమే కందుల కొనుగోలు ప్రారంభించారు. అయితే 1,35,000 క్వింటాళ్ల కందులు రైతుల ఇళ్ళల్లో నేటికీ ఉన్నాయి. కానీ మార్క్‌ఫెడ్ వారు మొదటగా కనిగిరి 6 కేంద్రాల ద్వారా 37,000 క్వింటాళ్ళ కందులను మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే 30,000 క్వింటాళ్ళు 6 కేంద్రాల ద్వారా పట్టారు. కానీ సుమారు 1,00,000 క్వింటాళ్ళు రైతుల వద్దే ఉన్నా వాటి కొనుగోలు విషయంలో మార్క్‌ఫెడ్ అలివిగాని నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందనే విమర్శలున్నాయి. కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగలేక కొందరు రైతులు క్వింటా రూ.7 వేలకు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. కందుల కొనుగోలు కేంద్రాలను నిర్వహించేది సొసైటీలు, గోతాలు లేవని పట్టిన కందులను కూడా మార్క్‌ఫెడ్ తీసుకెళ్ళడం లేదని తామేమీ చేయలేమని రైతులు తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా కందుల అమ్మకాలు చేయకపోతే ఒక్కో రైతు క్వింటాకు రూ.1000 లు నష్టం ఏర్పడే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కంది రైతుల కష్టాలను గుర్తించి మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న కందులను కొనుగోలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఏడిఏ జైలాబ్దిన్ ఏమన్నారంటే......**కనిగిరిలో మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు నిర్లక్ష్యం పై ఏడిఏ జైలాబ్దిన్ ను వెలుగు ప్రతినిధి ప్రశ్నించగా గోతాలు కొరత తీవ్రంగా ఉన్న మాట వాస్తవమేనన్నారు. ప్రస్తుతం 15 శాతం కందులు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందన్నారు. గోతాలు లేకపోవడం, పట్టిన కందుల బస్తాలను గోడౌన్‌లకు తీసుకెళ్ళకపోవడంతో సమస్య తీవ్రంగా ఉందన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణకు గోతాల సరఫరా సమస్య పై మాట్లాడామన్నారు. జిల్లాలోనే కనిగిరి ప్రాంతంలో కందుల దిగుబడి ఎక్కువన్నారు. కనిగిరి ప్రాంత రైతులు ప్రయివేటుగా బయట ప్రాంతాలకు తక్కువ ధరకు కందులు అమ్ముకుంటున్న విషయం వాస్తవమేనన్నారు.

**ఎమ్మెల్యే, మంత్రి కొనుగోలు పై దృష్టి పెట్టాలి :** ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి రైతన్న మీ కోసం కార్యక్రమానికి బుధవారం కనిగిరికి వచ్చే రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిలు కంది రైతుల కష్టాలను గుర్తించాలని రైతులు కోరుతున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కనిగిరి ప్రాంతానికి అధికంగా గోతాలను సరఫరా చేసి రైతుల కందులను త్వరితగతిన కొనుగోలు చేసేలా ఎమ్మెల్యే, మంత్రి చూడాలని కనిగిరి ప్రాంత రైతన్నలు కోరుతున్నారు.

## ఆర్యవైశ్య మహాప్రభ ఏర్పాటుకు సన్నాహాలు



సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ హరి హర క్షేత్రం వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని మరియు ఆర్యవైశ్య మహాప్రభ పై జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు శిద్దా సుధాకర్, నూనె హేమ సుందర్రావు, కొండవీటి ఏడు కొండలు, నూకల సురేంద్ర, గ్రంధి శ్రీహరి, నూకల సుబ్రహ్మణ్యం, గాదంశెట్టి హరి, దుద్దు రంగనాయకులు, కోడూరి బుల్లి, మద్ది వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ గిద్దలూరు నియోజకవర్గ స్థాయి నిరాహార దీక్ష

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 24)



యూటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పిఆర్‌సి కమిషన్ ను వెంటనే నియమించాలని, ఐఆర్ 29 శాతాన్ని ప్రకటించాలని, పాత డిఏ బకాయిలు చెల్లించాలని, ఆర్థిక బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని, ఓ పి ఎస్ విధానాన్ని అమలు పరచాలని తదితర డిమాండ్స్ ను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో మంగళవారం ఉపాధ్యాయులు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఐవి రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి రమణారెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి వి మాధవి, జిల్లా ఆడిట్ మెంబర్ యస్ శ్రీనివాసులు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షులు జి రవీంద్రనాథ్‌రెడ్డి, సంఘ బాధ్యులు సత్యనారాయణరెడ్డి, బి పాండు, భాస్కర్‌రెడ్డి, సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆవులయ్య, తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి పర్యటన జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 24)




రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి కనిగిరి నియోజకవర్గ పర్యటనను జయప్రదం చేయాలని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, గన్నవరం టిడిపి నాయకులు రావి శ్రీనివాసులు ఓ ప్రకటనలో కోరారు. బుధవారం కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, వెలిగండ్ల మండలాల్లో మంత్రి జనార్ధన్‌రెడ్డి పర్యటన ఉందన్నారు. బుధవారం సాయంత్రం కనిగిరి - కందుకూరు రోడ్డులో డిపో డౌన్ నుండి ఏబిఆర్ కాలేజీ వరకు రూ.4.80 కోట్లతో ఓవి రోడ్డుకు భూమి పూజ చేయనున్నారు. అనంతరం రూ.4.90 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను మంత్రి ప్రారంభించనున్నారు. అంతే గాక పలు రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. దశాబ్ధాలుగా హామీలకే పరిమితమైన గన్నవరం బ్రిడ్జిని కూడా మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. 2009లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర గన్నవరం బ్రిడ్జికి శంఖుస్థాపన చేశారని, ఆ తర్వాత పట్టించుకున్న పాలకులే లేరని వారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక చొరవ తీసుకుని అసంపూర్తి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారన్నారు. బ్రిడ్జి ప్రారంభం అనంతరం "రైతన్న మీకోసం" సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. గన్నవరంలో నియోజకవర్గ స్థాయి ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతన్నలందరూ పార్టీలకతీతంగా హాజరు కావాలని వారు కోరారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూమి కేటాయించాలి

### ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 24)




అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు, పక్కా గృహాలు, వృద్ధులకు పెన్షన్‌లు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్యని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్ డి ఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని, అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేదలకు అద్దె భారం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల విడుదలైన జిఓ నెంబర్ 23లో ఉన్న కఠిన నిబంధనలు పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇంటి స్థలం పొందిన వారు లేదా పన్నులు చెల్లించిన వారిని అనర్హులుగా ప్రకటించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ మాఫియాను అరికట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో దళితవాడల్లో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పేదల హక్కుల సాధన కోసం ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి ఈ ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఖాసిం, నాయకులు అందే నాసరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మహబూబ్ భాషతో పాటు సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న, నాయకులు గుండాల కాశయ్య, దొనకొండ కేశవ రావు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి ముందు సిపిఐ ఆధ్వర్యంలో పూల సుబ్బయ్య శాంతి భవన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు.

## గ్యాస్ గోదాముల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీసులు

### భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 24)

మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని త్రిపురాంతకం, వెలిగండ్ల, కనిగిరి, టీవీ పల్లి, రాచర్ల, సియస్ పురం తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో గ్యాస్ గోదాములను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సంబంధిత రెవెన్యూ అధికారులు, సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యాస్ గోదాములలో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అగ్నిమాపక సదుపాయాలు, తగినంత నీటి వసతి, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అదే విధంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ, సరఫరా విధానాలు, రవాణా సమయంలో పాటించాల్సిన భద్రతా నిబంధనలు, సంబంధిత రికార్డుల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించారు. గోదాముల యజమానులు, నిర్వాహకులకు చట్టపరమైన నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా కొనసాగించాలని, నిల్వలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగానిర్వహించాలని, ఎటువంటి అక్రమ రవాణా, అవకతవకలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.

## గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి





(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 24)

జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి స్పష్టం చేశారు. మంగళవారం టంగుటూరు మండల కేంద్రంలోని నిర్మల ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్‌ను జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలండర్ల వివరాలను, స్టాక్ రిజిస్టర్, డైలీ సేల్స్ రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహావసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, ఇండెంట్ ప్రకారం ఆయిల్ కంపెనీలు సరఫరా చేస్తున్నాయని తెలిపారు. సిలిండర్లను నిల్వ చేసినా, బ్లాక్ మార్కెటింగ్కు తరలించినా వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలన్నారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ వెంట మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో ఉత్తరాంధ్రలో పారిశ్రామిక విప్లవం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 24)

అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక కొత్త యుగం మొదలైందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే ఈ సమీకృత ఉక్కు కర్మాగారానికి కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఘనంగా శంకుస్థాపన చేయడం జరిగింది. సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా భారీ పెట్టుబడితో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలవడమే కాకుండా, రాష్ట్రానికి పెద్ద ఎత్తున గర్వకారణంగా నిలుస్తుందని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షకు పైగా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, దీనివల్ల స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి లభించడమే కాకుండా స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్ మరియు అనుబంధ పరిశ్రమల ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్", పారదర్శక పాలసీలు మరియు వేగవంతమైన అనుమతులే ప్రపంచ స్థాయి కంపెనీలను ఆంధ్రప్రదేశ్ వైపు ఆకర్షించాయని, ఇది ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని జీవీ ఆంజనేయులు కొనియాడారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారి నిరంతర కృషి, పెట్టుబడిదారులతో జరిపిన చర్చలు మరియు కేవలం ఒక జూమ్ కాల్‌తోనే ఇంతటి భారీ ప్రాజెక్టును




రాష్ట్రానికి తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు. "జీశీఎం ఖీఱతీర్" విజన్‌తో యువత ఉపాధిని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్టు, రాష్ట్రాన్ని పారిశ్రామిక ఆవిష్కరణల్లో అగ్రగామిగా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్‌గా మారి పోర్ట్ కనెక్టివిటీ, రైల్వే మరియు రోడ్డు సదుపాయాలు మెరుగుపడతాయని, తద్వారా మీఎస్ఎంఈలు మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం లభిస్తుందని వివరించారు. విశాఖను రాష్ట్ర ఆర్థిక రాజధానిగా మార్చడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇది కేవలం ఒక స్టీల్ ప్లాంట్ మాత్రమే కాదని, ఏపీ యువత భవిష్యత్తును మార్చే ఒక ఉపాధి యంత్రమని ఆయన అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 5,465 ఎకరాల్లో విస్తరించే ఈ ప్లాంట్ మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తిని, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ మరియు డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి రానున్నాయని సమాచారం అందించారు. దీనికి అనుబంధంగా రూ. 11,192 కోట్లతో 316 ఎకరాల్లో 50 మీూూ సామర్థ్యం కలిగిన క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించబోతున్నారని, దీని ద్వారా అదనంగా 6 వేల మందికి ఉద్యోగాలొస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు పట్ల స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేయడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దక్కిన గౌరవమని జీవీ ఆంజనేయులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 24)

కడప జిల్లా చెన్నంపల్లి గ్రామంలో మార్చి 28 నుండి ఏప్రిల్ 6 వరకు నిర్వహించనున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికలను ప్రముఖులకు అందజేశారు. బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి రితేష్ కుమార్ రెడ్డిలకు ఆలయ ప్రతినిధులు ఆహ్వాన పత్రికలు అందజేశారు.మార్చి 28 నుండి ఏప్రిల్ 6 వరకు జరిగే ఈ ఉత్సవాల్లో గరుడోత్సవం, కళ్యాణోత్సవం, రథోత్సవం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పంగ చెన్నకృష్ణారెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి రామలింగారెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అనధికార ఆక్రమణలు తొలగింపు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

ఒంగోలు నగరంలోని ట్రంక్ రోడ్డు వద్ద అనధికార ఆక్రమణల తొలగించి, గ్రీన్ బెల్ట్ ఏరియా రాంనగర్ ప్రధాన రహదారిలో నగరపాలక కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ జగదీష్ మంగళవారం సందర్శించారు. రహదారులో అక్రమంగా బండ్లు పెట్టి ట్రాఫిక్ ఇబ్బంది పెడుతున్న వారిని కలిసి వాటిని తీసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయనతోపాటు మున్సిపల్ ఇంజనీర్ ఏసయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి బాబురావు, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ మాలాద్రి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 24)

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖ ప్రారంభించిన జనబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం బద్వేలు మండల పరిధిలోని చింతపుత్తాయపల్లె గ్రామంలో విద్యుత్ శాఖ ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఎస్ఈ రమణ మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిబ్బంది. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఇందులోభాగంగా విద్యుత్లను, ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటి పరిస్థితి సమీక్షించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ శాఖ సిబ్బందిని ఎస్ఈ ఆదేశించారు. ఎప్పటికప్పుడు సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉండడంతో పాటు నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించడంలో రాజీలేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ సరఫరా పట్ల స్థానిక విద్యుత్ సిబ్బంది అందజేస్తున్న సేవలపట్ల గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ వినూత్నంగా ప్రారంభించిన కరెంటోళ్ల జనబాట కార్యక్రమం ద్వారా వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తపేర్కొన్నారు. అంతేకాకుండా పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఉచిత విద్యుత్ పొందే విధానాన్ని విద్యుత్ ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినియోగదారులకు వివరిస్తూ వారికి అవగాహన కల్పించారు. అనంతరం అట్లూరు మండలంలో ని కస్తూఇరబాగా గాంధీ బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన విద్యుత్ సరఫరాపై పరిస్థితిని సమీక్షించారు. అలాగే విద్యార్థులకు విద్యుత్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రత సూచనలు అందించడమే కాకుండా ప్రమాణాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు విద్యుత్ శాఖ డిఈఈ కుళాయప్ప, ఏఈ షర్మిల సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ పగడాల ప్రవీణ్ ప్రథమ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 24)

క్రైస్తవ హతసాక్షి డా. పగడాల ప్రవీణ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం చీరాలలోని క్రిస్టియన్ కమిటీ హాల్‌లో ఏపీసీపీఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రవీణ్ పగడాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాల సమాజ సేవలు, విశ్వాసం కోసం చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన మరణం ఒక క్రైస్తవ సమాజానికే కాక ప్రతి ఒక్కరికి తీరని లోటని చెప్పారు. కార్యక్రమంలో కెన్నడీ, ప్రసాద్, రెవ. డేవిడ్, మనోహర్ తదితరులు పాల్గొని ప్రవీణ్ సేవలను స్మరించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ




(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 24)

మున్సిపాలిటీ ప్రత్యేక ఇటీవల నియమితులైన బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ ను నియోజకవర్గ టీడీపీ నాయకులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి ప్రత్యేకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఆర్డీవో కార్యాలయంలో చంద్రమోహన్ ను కలిసిన జీవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆయనకు విజ్ఞప్తిచేశారు. అలాగే మున్సిపాలిటీలో కొన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తంచేస్తూ శాలువా, పూలమాలలతో ఆయనను సన్మానించారు. మున్సి పాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గాజులపల్లె సుబ్బారెడ్డి ఆయనకు విజ్ఞప్తి చేశారు.

# బద్వేల్‌లో ఆర్‌డీఓ కార్యాలయం ముట్టడి

## పేదలకు ఇళ్లు, భూముల పై సీపీఐ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 24)

అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించడం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడం, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయడం, భూమిలేని వారికి సాగు భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బద్వేల్‌లో ఆర్‌డీఓ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే గత ప్రభు త్వానికి జరిగిన పరిస్థితి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికీ ఎదురవుతుందని హెచ్చరించారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, భూ మాఫియాను అరికట్టి పేదలకు భూములు పంచాలని, అనుభవంలో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలని, అద్దె ఇళ్లలో నివసించే పేదలకు అద్దె సహాయం అందిం చాలని కోరారు. ముందుగా స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించి ఆర్‌డీఓకు వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌డీఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, పి బాల ఓబయ్య, గంగా సురేష్, మస్తాన్, ఇమ్మాన్యుయేల్, పివి రమణ, పడిగే వెంకట రమణ, రవికుమార్, పెంచలయ్య, నాగరాజు, శేషారెడ్డి, కేశవ, సునీల్, ప్రసాద్, విజయమ్మ, వెంకటయ్య, పిరయ్య, సఫా, ఓబులపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మందులు పంపిణీ చేస్తున్న రెక్సర్ ఫార్మా కంపెనీ వారి సేవలు అభినందనీయం



## దానధర్మాలకు ప్రతీకగా సూర్య మోహన్ రావు సేవలు
## అవోపా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 24)**

బద్వేల్ పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఆవోప కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద వైశ్యులకు హైదరాబాద్ రెక్సర్ ఫార్మా కంపెనీ యండి మదళ్లపల్లె సూర్యమోహన్‌రావు సహకారంతో అనేక రకాల వ్యాధులకు సంబంధించిన ఉచిత మందులు, సిరపులు అందజేస్తూ వారి మానవత్వాన్ని చాటుకోవడం ఎంతో సంతోషకరమని ఆవోప అధ్యక్షులు నూకల రెడ్డయ్య, సెక్రటరీ సివి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సూర్య మోహన్ రావు జన్మదినోత్సవం సందర్భంగా బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాథ వృద్ధులకు భోజనం, స్వీట్లు, తినుబండారాలు వితరణ కార్యక్రమాన్ని అవోపా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ చేతుల మీదుగా పలువురికి అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా ప్రతి నెల క్రమం తప్పకుండా నిరుపేద వైశ్యులకు అవసరమైన అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు సూర్య మోహన్‌రావు కుటుంబ సభ్యులు వితరణ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దానధర్మాలకు ప్రత్యేకగా ఆర్యవైశ్యులకే కాకుండా కులమతాలకు అతీతంగా అనేకమంది నిరుపేద ప్రజలకు అవసరమైన సమయాలలో వారి వంతు సహాయ సహకారాలు అందించడంలో వారి సేవలకు అంతులేదన్నారు. సూర్య మోహన్ సేవలు ప్రజలకు ఎంతగానో రాబోయే రోజుల్లో కూడా అందించాలని వారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం అనాథ వృద్ధులకు వారి చేతుల మీదుగా భోజనం స్వీట్లు తిను బండారాలను వితరణ చేశారు.

# మండలంలో జిఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాల పరీక్షల నిర్వహణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 24)**

మండలంలో జిఎఫ్ ఎల్ ఎన్ సామర్థ్యాల పరీక్షలు మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మూడు క్లస్టర్లకు సంబంధించి 41 పాఠశాలలోని 171 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కొక్క క్లస్టర్ నుండి ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి తగిన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్లు వై వెంకటేశ్వరరావు, నాగ శైలజ, సజ్జల వెంకటేశ్వర్లు, ఎంఈఓ రవిచంద్రబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం

## రైతన్నల దగ్గరికి అధికారులు, టిడిపి నాయకులు





**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 24)**

మండలంలోని మేడపి గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు తెలియపరుస్తూ ప్రభుత్వం చూచించిన పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు పై ఐదు అంశాలను పూర్తిగా చదివి రైతులకు విశ్లేషంచటం జరిగింది. అలానే రైతులు మేలైన తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే పంటలను సాగుచేయ్యాలని, ప్రస్తుతం పడుతున్న అకాల వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, టిడిపి నాయకులు సునీల్, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పి లాలు నాయక్ పాల్గొన్నారు.

# ప్రైవేటు వైద్యశాల కంటే దీటుగా ప్రభుత్వ వైద్యశాలలు

## ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)**

ప్రైవేటు వైద్యశాల కంటే దీటుగా ప్రభుత్వ వైద్యశాలలు పనిచేస్తున్నాయని ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యశాలను ఉపయోగించుకోవాలని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. నగరంలోని మాతా శిశు వైద్యశాలలో మంగళవారం అభివృద్ధి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మీడియాతో మాట్లాడుతూ 2014 -19 కాలంలో ఆసుపత్రులను అభివృద్ధి చేయడం జరిగిందని తర్వాత అభివృద్ధి నోచుకోలేదు అని తెలిపారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కమిటీ నియమించి ఆసుపత్రులను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా అన్ని సౌకర్యాలు ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నాయని, దాదాపు 175 ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఓపి కూడా గణనీయంగా పెరుగుతుందని అన్నారు. అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారా సమీక్షించి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేస్తూ పేదలు ఆసుపత్రులకు వచ్చి ఇబ్బంది పడ్డారు అనేటువంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముందుగా రోడ్డు విస్తరణ కార్యక్రమంలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారూ ఆయన పరిశీలించారు. రోగులతో కొద్దిసేపు మాట్లాడారు. ఇక్కడ ఇస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పేదల కోసం ఏర్పాటుచేసిన ఆసుపత్రి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ లక్ష్మీకుమారి, ఎంసిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఈ వెంకట్రావు, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పి అంజనీ, పి పల్లవి, బొందల శ్రీదేవి, డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

### ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు

### పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 24)**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు సిద్ధం కావాలని, నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో అంగరంగ వైభవంగా జరపాలని ఆయన సూచించారు. వాడ వాడలా ప్రజలతో మమేకమయ్యేలా, పార్టీ సిద్ధాంతాలను గుర్తు చేసేలా నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే, వేడుకల నిర్వహణలో స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయడం ప్రధాన కార్యక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న జెండా దిమ్మెలను శుభ్రపరచి, అవసరమైన చోట్ల మరమ్మతులు చేసి, కొత్తగా రంగులు వేయించి జెండా ఆవిష్కరణకు సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన చోట కొత్తగా ఏర్పాటు చేసి వేడుకలు చేయాలని ఆదేశించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలకు చేరేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో సీఎం చంద్రబాబు,యువ నేత లోకేష్ సారథ్యంలో పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు కష్టపడి పనిచేసిన సీనియర్ కార్యకర్తలను గుర్తించి సన్మానించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. వారి సేవలను కొత్త తరానికి పరిచయం చేయడం ద్వారా కార్యకర్తల్లో ఉత్తేజం పెరుగుతుందన్నారు. పార్టీ పట్ల అంకితభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రణభేరి 3.0 కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మార్చి 24)**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రణభేరి 3.0 కార్యక్రమాన్ని స్థానిక ఎర్రగొండపాలెం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా నియోజకవర్గస్థాయి నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిలర్ అయినటువంటి పబ్బిశెట్టి రవికుమార్ సారు అధ్యక్షత వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి ఓ.వీరారెడ్డి సార్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రభుత్వము ఇవ్వవలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని అలాగే 29% వెంటనే ప్రకటించాలని, పిఆర్సి కమిటీని నియమించాలని పాత అరియర్స్ వెంటనే విడుదల చేయాలని చెప్పేసి ఇంకా అనేకమైన న్యాయమైన డిమాండ్లతో ఈ నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ జిల్లా కార్యదర్శి అయిన నాగభూషణం, మరొక కార్యదర్శి రమణమ్మ మేడం , ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుగ్గెంపూడి మల్లికార్జున్ రెడ్డి , నరసింహారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అయినటువంటి నాగయ్య , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి బాలు నాయక్, బి బాబుల్ నాయక్, దీప్లా నాయక్, రాములు నాయక్, సోమనాయక్, ఎన్ రంగనాయకులు, బి సుబ్రహ్మణ్యం, పి కృష్ణమూర్తి నాయక్, జేమ్స్ బాల్, రంగే నాయక్, పి కృష్ణా రావు, టి చెన్నయ్య, నరసింహారావు, ఎస్ మస్తాన్‌రావు, ఉపాధ్యాయినులు హేమలత, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 24)
జిల్లాలో జనగణన 2027 ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా ఫీల్డ్ ట్రైనర్స్ పూర్తి అవగాహన కలిగిఉండాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పేర్కొన్నారు. ఒంగోలు



కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 23 తేదీ నుండి జనగణన ప్రక్రియ పై ఫీల్డ్ ట్రైనర్స్‌కు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన 2027 ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా ఫీల్డ్ ట్రైనర్స్ జనగణన ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కావున ఫీల్డ్ ట్రైనర్స్ జనగణన ప్రక్రియ పై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. ఈ శిక్షణా తరగతుల్లో సంబంధిత అధికారులు, ఫీల్డ్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## లే అవుట్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
ఒంగోలు పట్టణాభివృద్ది సంస్థ పరిధిలోని ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, సూరారెడ్డి పాలెం గ్రామంలోని సర్వే నెం 529, 530, 531, 532, 535, 534, 542 లో అప్రూవల్ నిమిత్తం వేసిన లే అవుట్‌ను, అదే మండలంలోని మర్లపాడు, కొణిజేడు గ్రామాల మధ్య ఎల్‌పిఎం 2, 17, 22, 23, 37, 38, 879, 905, 906, 933, 934లో వేసిన లే అవుట్‌లను మంగళవారం జాయింట్ కలెక్టర్, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ కల్పనా కుమారి తనిఖీ చేసారు. జాయింట్ కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర పంటల యాజమాన్యం పై రైతులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 24)
మండలంలోని భీమవరం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం సమగ్ర పంటల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. అధిక మోతాదు లో రసాయన ఎరువుల వినియోగం వలన వాతావరణం, నీరు, ఆహార ఉత్పత్తులు విష తుల్యం అయి ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తాయి కనుక భూమి ఆరోగ్యం గురించి పచ్చిరొట్ట ఎరువులు సాగుచేయాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని సింగరాయకొండ ఏడిఏ నిర్మలకుమారి వివరించారు. అలాగే కెవికె శాస్త్రవేత్త వెంకటేష్ మాట్లాడుతూ పంటలలో పురుగు మందుల వినియోగం తగ్గించి వేపనూనె వాడలాలని, రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుటకు ఫిరమోన్ ట్రాప్స్, జిగురు అట్టలు వాడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ విశాల్, ఆత్మ షర్ఫుద్దీన్, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, వివిఏ సురేష్, విహెచ్ఏ వెంకట్రావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలమైన ఇవ్వండి లేకుంటే ఇంటి అద్దెలైన కట్టండి

**సిపిఐ ఆధ్వర్యంలో పేదల నివేశిత స్థలాల కోసం ధర్నా**
**గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు,**
**పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలి**
**ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి**
**టిట్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు నివేశిత స్థలం ఇవ్వాలని, లేనిపక్షంలో వారు నివసిస్తున్న ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అద్దెలు చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నివేశిత స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి అధ్యక్షత వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వంతున నివేశిత స్థలం ఇస్తానని, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తానని, ఆరు నెలల వ్యవధిలో టిట్కో గృహాలు పూర్తిచేసి, మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందజేస్తానని పేదలకు హామీ ఇచ్చి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నగరాలలో అద్దె ఇళ్లల్లో నివాసముంటున్న పేదల ను గుర్తించి వారికి ఇండ్ల బడుగలు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించుకునేంత వరకు బాడుగలు ప్రభుత్వమే చెల్లించాలని, లేని పక్షాన ప్రభుత్వభూములలో పెదలతో ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఎకరా 99 పైసలు వంతున వేలాది ఎకరాలు కార్పొరేట్లకు అప్పగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మూడు సెంట్లు భూమి ఇవ్వలేదా అనిపిస్తుంది. టిట్కో గృహాలను వెంటనే పూర్తి చేసి, మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాబోతున్న పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చలేదని, నగరంలో ఉండే సరళ దేవినగర్, దత్తాత్రేయ కాలనీ లలో దాదాపు 20 సంవత్సరాలు పైబడి పేదలు జీవిస్తుంటే, వారికి కనీసం మౌలిక వసతులు కూడా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, అధికారులు పాలక పక్షానికి అనుకూలంగా ఉంటూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక నగర్ లో భూమికి సంబంధం లేని వారు దౌర్జన్యంగా పేదల ఇళ్లను కూల్చివేస్తే, ఇప్పటివరకు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, జిల్లా అధికారులంతా పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నగరంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు అర్హులైన పేదలకు అందేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక నగర్‌లో ఇళ్లను కూల్చిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో గత ఎన్నికలకు ముందు 22వేల మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు కొంతమందికి, భరోసా పత్రాలు ఇచ్చారని, వాటికి పొజిషన్ చూపించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల పట్టాల జాబితాలో అవకతవకలు జరిగాయని, అనర్హులు ఎక్కువ మంది ఉన్నారని పేర్కొంటూ 22 వేల మంది జాబితాను 16 వేలకు తగ్గించారు అన్నారు. వారికి కూడా ఉగాది నాటికి రెండు సెంట్లు వంతున పట్టాలు ఇస్తానని చెప్పిన, ఆచరణలో మాత్రం పేదలకు ఇటువంటి పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు నివేశిత స్థలాలు ఇచ్చేంతవరకు పేదల పక్షాన సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి, అధ్యక్షులు బి హనుమారెడ్డి, సంతనూతల పాడు నియోజకవర్గం నాయకులు ముత్తన అంజయ్య, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఎం విజయ, మద్దిపాడు ఏరియా నాయకులు జమ్మల చిరంజీవి, ఈసా సీతారామయ్య, పావులూరి అంజయ్య, సాలార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు పేదలు ర్యాలీ నిర్వహించారు.







## అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 24)
మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తలమల్ల, ఉప్పలపాడు, ఏలూరు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలు భాగంగా ప్రస్తుతం ఏ పంటలకు డిమాండ్ ఉందో ఎగుమతులకు ఏ పంటలకు అవకాశం ఉందో రైతుకు ఎక్కడ అధిక ధర లభిస్తుందో విశ్లేషించి పంటలు సాగుచేయాలని, వరి, జొన్న, సజ్జ, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయలు, పండ్లు, వాణిజ్య పంటలకు డిమాండ్ ఆధారంగా ప్రోత్సాహం ఉందని, రైతు కేవలం ఉత్పత్తికె పరిమితి కాకుండా మార్కెట్‌ను అర్థం చేసుకొని మంచి లాభాలు పొందాలని, అంతే కాకుండా ప్రకృతి పరిస్థితులు మారుతున్న ఈ కాలంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలు ఎంపిక కూడా చేసుకోవాలని రైతులకు ముందస్తు మార్గదర్శకంగా సరైన ప్రాంతంలో సరైన పంటను సాగు చేసి రైతులు స్థిరమైన మార్కెట్ అధిక ఆదాయము పొందే విధంగా దేశ విదేశాలలో ఎక్కువ డిమాండ్ ఉన్నటువంటి పంటను ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ వంటి ఆయిల్ ఫామ్ సాగును కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది అని ఆయన తెలిపారు. అదే విధంగా మండలంలో పాక్స్ లిమిటెడ్ మాదాలవారిపాలెం, శ్రీ రామలింగేశ్వర పాక్స్ లిమిటెడ్ ఉప్పలపాడు వారి ద్వారా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందులను ప్రభుత్వ మద్దతు ధర అయిన రూ 8,000 చొప్పున రైతులు అమ్ముకాలు జరుపుకోవచ్చున్నారు. అలా కాకుండా దళారులను నమ్మి అమ్మవద్దని ప్రభుత్వ కేంద్రాలలో ఈ అవకాశాన్ని అందరూ రైతులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు సేవ కేంద్రాల వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ కాలేజీ కోకో మెన్ టోర్నమెంట్

**కర్ణాటకలో జరగనున్న జాతీయ పోటీలకు క్రీడాకారుల ఎంపిక**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)
ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ కాలేజీ కోకో మెన్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ పోటీల్లో వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. టోర్నమెంట్ అనంతరం ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి, టీమ్ ప్లేయర్లు అహ్మద్, కెప్టెన్ సాలెం రాజు, వైస్ కెప్టెన్ గోపి, జె వినయ్, వెంకట్‌రావు, మహేష్‌బాబు, గణేష్, లక్ష్మణ్‌రావు, వీరేంద్ర, జీ సాయి, రాఘవేంద్ర, సాయి, భగవాన్, మత్తయ్య, ఎస్ వంశీ, ఎలియా, టీమ్ కోచ్ శ్రీనివాసరెడ్డి, టీమ్ మేనేజర్ ఆర్ మరియాబాబు వారిని ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయి పోటీలకు పంపించేందుకు ఏకేయు ఒంగోలు నిర్ణయించారు. ఈ జాతీయ స్థాయి పోటీలు 2026 మార్చి 26న కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించబడనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఒంగోలు వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి హాజరై క్రీడలు ప్రారంభం చేసి క్రీడాకారులను అభినందించారు. అలాగే ప్రొఫెసర్ రాజ్‌మోహన్, సోమశేఖర్, రాజు, శ్రీనివాస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన అడపాల వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, ఇతర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సమస్యల పరిష్కారం కోరుతూ రణభేరి 3.0






**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 24)**

యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నిరాహార దీక్ష జిల్లా కార్యదర్శి ఎం మాలకొండయ్య అధ్యక్షతన కొండేపి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై హాజరై నిరాహార దీక్షను ప్రారంభించారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రణభేరి 3.0 భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలో వచ్చిన వెంటనే ఉద్యోగులకు అందరికీ మంచి పిఆర్సి, డిఏ బకాయిలు సకాలంలో చెల్లిస్తామని సిపిఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి 32 నెలలు అయినప్పటికీ కేవలం నెల జీతం ఒకటవ తేదీ ఇస్తున్నారు తప్ప పిఆర్సి కమిషన్ లేకుండా, డిఎ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుందన్నారు. తక్షణమే తాము జీఓ నెం57 అమలు చేయాలని, సిపిఎస్ మీద రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. హెల్త్ కార్డు, ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్స్ తక్షణమే చెల్లించాలన్నారు. కోవిడ్ కారణంగా మరణించిన ఉద్యోగుల పిల్లలకు తక్షణమే ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల ఉపాధ్యాయులకు సుమారు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలకు సంబంధించి ఒక రూట్ మ్యాప్ ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ప్రభుత్వ బడులను కాపాడుకొనుటకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించి ఊరి బడిని కాపాడుకొనుటకు ఒక స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని రణభేరి 2.0 కార్యక్రమం ద్వారా చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమంలో పాల్గొని అధిక సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి యుటిఎఫ్ సంఘం ఏర్పాటు చేసిన బహుమతులను గెలుచుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వైఎస్ఎన్ జ్యోతి, టంగుటూరు మండల అధ్యక్షుడు కాటగడ్డ రమేష్ బాబు, సింగరాయకొండ మండల ప్రధాన కార్యదర్శి జే ప్రభాకర్‌రావు, సీనియర్ నాయకులు కే వెంకయ్య, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ పేర్ల కోటేశ్వరరావు, వెంకట్రావు, కుమారి, శ్రీవేణి, ఆశలత, పిచ్చయ్య, రిటైర్డ్ టీచర్ గుట్టు వెంకటేశ్వర్లు, పల్లా వెంకటేశ్వర్లు, ఇడపలపాటి వెంకట సుబ్బారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, రాజ గురవయ్య, సునీల్, జాలయ్య, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, పుట్టా వెంకట్రావు, తిరుపతిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ, విరాట్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మన పాఠశాలను మనమే కాపాడుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 24)**

ప్రస్తుతం ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని, విద్యా రంగం కుదేలవుతున్నదని, మన పాఠశాలలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, వీటన్నింటికీ అలుపెరగని ఉద్యమమే పరిష్కారం కాగలదని కావున ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని, ఏపిటిఎఫ్ కు ఎల్లవేళలా ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించాలని మార్కాపురం, ప్రకాశం జిల్లాల నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం స్థానిక యంఆర్‌సిలో మండల శాఖ అధ్యక్షులు టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యా రంగ పరిరక్షణ కు ఎపిటిఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యంఈఓ 1 కె తులసి మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎపిటిఎఫ్ పనితీరు అభినందనీయమని, ఉపాధ్యాయులు నూతనంగా వస్తున్న సాంకేతిక విషయాలు అందిపుచ్చుకుని ముందుకు వెళ్ళాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు. యంఈఓ2 టి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘటితంగా ఉండాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు విస్తృతంగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి శేషారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజు రోజుకు ఇబ్బంది గా మారుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతన ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఇంత వరకు మధ్యంతర భృతి ప్రకటించక పోవడం దారుణంగా ఉందని తెలిపారు. మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కె మల్లికార్జునరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి పూర్తిగా తప్పించాలని వారు కోరారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి రఘుబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలనీ, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే అందించాలని కోరారు. ప్రకాశం జిల్లా కార్యదర్శి శివరామ కృష్ణ మాట్లాడుతూ యంటీయస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, యంటీయస్ వారిని దగ్గర మండలాల్లో కేటాయించి, వారి పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. జిల్లా కార్యదర్శి జె ఆనందరావు మాట్లాడుతూ యంఈఓల బదిలీలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల ప్రధాన కార్యదర్శి జి ఏడు కొండలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎపిటిఎఫ్ సంఘంలో నిరంతరం ఉంటూ సంఘానికి చేయూత ఇవ్వాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఏపిటిఎఫ్ నాయకులు టీ శ్రీనివాసులు, జి ఏడుకొండలు, ఏ శ్రీనివాసరావు, బాలు నాయక్, ప్రభుదాస్, భాస్కర్ నాయుడు, మండలంలోని ప్రధానోపాధ్యాయులు కె భూషణ్ పాల్, జి వెంకాయమ్మ, మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఇద్దరు క్యాన్సర్ రోగులకు ప్రభుత్వ భారీ ఆర్థిక సాయం

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిలతో కుటుంబాలకు ఊరట

ఇద్దరు వ్యక్తులకు రూ.9.75 లక్షల చెక్కులు అందజేత

ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు





**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 24)**

ప్రాణాపాయ స్థితిలో చికిత్స కోసం పోరాడుతున్న ఇద్దరు వ్యక్తులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో ప్రభుత్వం భారీ ఆర్థిక సహాయాన్ని అందించింది. దీంతో రెండు కుటుంబాలకు ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జారీ చేసిన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)తో ఈ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించింది. మార్టూరు గ్రామానికి చెందిన ఇంటూరి నాగేశ్వరావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అత్యవసర చికిత్స కోసం వైద్యులు సిఫార్సు చేశారు. చికిత్సకు పెద్ద మొత్తం ఖర్చు అవుతుండడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు విషయాన్ని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి వెంటనే స్పందించి ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో, నాగేశ్వరావు చికిత్స కోసం రూ.7 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ నుంచి ఎల్ఓసి మంజూరైంది. అలాగే పర్చూరు మండలం బోడవాడ గ్రామానికి చెందిన మువ్వ బాపయ్య కూడా క్యాన్సర్‌తో బాధపడుతూ గుంటూరులోని ఓమెగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు కుటుంబాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేయడంతో వారు ఎమ్మెల్యే ఏలూరి ని ఆశ్రయించారు. ఆయన చొరవతో ప్రభుత్వం బాపయ్య చికిత్స కోసం రూ.2,75,001 వరకు ఎల్ఓసి జారీ చేసింది. దీంతో రెండు కుటుంబాలకు చికిత్స ఖర్చులపై ఉన్న ఆర్థిక భారం గణనీయంగా తగ్గింది.

బాధ్యతగా.... వైద్య సహాయం...

అత్యవసర సమయంలో ప్రజలకు అండగా నిలబడటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే సహాయం చేరేలా తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రయత్నాలతో ప్రభుత్వం అందించిన ఈ భారీ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు కొత్త ఆశను ఇచ్చిందని, తమ ప్రాణాలను కాపాడే దిశగా ఇది కీలకంగా మారిందని రోగుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సుతో మంజూరైన సీఎం సహాయనిది చెక్కులను ఆయా స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు అందజేశారు.

# పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీకి అగ్రస్థానమే లక్ష్యం

## రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను త్వరితగతి పూర్తి చేయండి

## పెట్టుబడిదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 24)**

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తల ప్రాజెక్టుల అమలు పై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో బ్రూక్ ఫీల్డ్-యాక్సిస్ ప్రతినిధులు, నెడ్‌క్యాప్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల పురోగతి గురించి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేసి, కమిషన్ చేసే దిశగా పెట్టుబడిదారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చిన మంత్రి, అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, ఇతర అనుమతుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని అమలు చేస్తూ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు దేశానికి ఆదర్శంగా నిలువనున్నాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో రాష్ట్రాన్ని "బ్యాటరీ స్టోరేజ్ క్యాపిటల్"గా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని అధికారులకు గుర్తు చేశారు. పునరుత్పాదక విద్యుత్ రంగ అభివృద్ధితో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పిన మంత్రి గొట్టిపాటి ఇక పై ప్రాజెక్టుల అమలు, పురోగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ఉన్నతాధికారులు, వివిధ పునరుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ గేట్ కి తాళాలు వేస్తున్నారు







తాళాలు వేసిన గేటు ముందు
నిరసన తెలిపిన ఫ్లాట్లలోని నివాసితులు
బయట వ్యక్తులు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారు
షాపులు అమ్మిన కాంట్రాక్టర్‌ను వదిలేసి
మమ్మల్ని నష్టపరిహారం అడుగుతున్నారు
రాజమాత దేవి టవర్స్ నివాసితుల గోడు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

బయట వ్యక్తులు వచ్చి తమ అపార్ట్మెంట్ల గేట్లకు తాళాలు వేసి, తమపై దౌర్జన్యానికి దిగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్ వద్ద గల రాజమాతా దేవి టవర్స్ లో నివాసం ఉంటున్న నివాసితులు మీడియా ముందు వాపోయారు. రాజ మాతా దేవి టవర్స్ లో మంగళవారం బాధితులు మీడియాతో మాట్లాడుతూ టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ లో బిల్డర్ 9 షాపుల నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ అమ్మారని తెలిపారు. షాపుల నిర్మాణ అనంతరం మునిసిపల్ అధికారులు షాపులకు అనుమతులు లేవని నేలమట్టం చేశారని తెలిపారు. అప్పటినుండి కనిపించిని షాపు యజమానులు 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు వచ్చి, వారికి షాపులు అమ్మిన బిల్డర్ను అడగకుండా, నష్టపరిహారం చెల్లించాలని దౌర్జన్యం చేయడం దుర్మార్గమన్నారు. బయట వ్యక్తులను తీసుకువచ్చి అపార్ట్మెంట్ గేట్లకు దౌర్జన్యంగా తాళాలు వేయటం ఏంటని ప్రశ్నించారు. సమస్య ఏదైనా ఉంటే బిల్డర్ వచ్చి తమ తో మాట్లాడాలే తప్ప, ఎవరెవరో వచ్చి తమ కుటుంబాలపై దౌర్జన్యం చేయటం ఏంటని ప్రశ్నించారు. అక్కడ కి వచ్చిన బిల్డర్ జాలాది కుమార్ పై వాగ్వివాదానికి దిగారు. ఏదైనా సమస్య ఉంటే మీరు వచ్చి మాట్లాడాలే తప్ప, బయట వ్యక్తులను ఎందుకు తీసుకు వస్తున్నారని ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వెంటనే గేట్లు తెరిపించాలని పట్టుపట్టారు. అయితే అప్పుడే ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు అటుగా వచ్చిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కు రాజమాత దేవి టవర్స్ నివాసితులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అనుమతులు లేని నిర్మాణాలు కూల్చివేస్తే, తామెందుకు నష్టపరిహారం చెల్లించాలని ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఒంగోలు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని పంపిస్తానని, సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**షాపుల స్థలం మాదే...**

రాజమాత దేవి టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్లో 9 షాపులు నిర్మించుకుని వ్యాపారం చేసుకునేందుకు, తాము ముందుగానే డబ్బులు చెల్లించామని, అందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, తమకు నష్టపరిహారం చెల్లించేంతవరకు తమ స్థలం పరిధిలో ఉన్న గేట్లకు తాళాలు వేశామని శ్రీహరి పేర్కొన్నారు. తమ వద్ద ఉన్న పత్రాలను చూపించారు.

**సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోండి**


వివాదాలకు పోకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఒంగోల్ నగర మునిసిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఇరు వర్గాలకు సూచించారు. ఇరువర్గాల వాదనలు విన్న టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సమస్య పరిష్కారం కోసం ఇరువర్గాలు కోర్టును ఆశ్రయించాలని, కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాధితులు మనోజ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 24)

పేదల ఆరోగ్యం ఖర్చులకోసం గత రెండు సంవత్సరాల నుండి ఒంగోలు నియోజకవర్గంలో రూ.14 కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 35 మంది లబ్ధిదారులకు 35 లక్షల 60 వేల 353 రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలు ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పేదవాడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటే వారికి సీఎంఆర్ఎఫ్ నుండి నగదును అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో బాగుండాలని ఉద్దేశంతోటి ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టారని అన్నారు. లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు, బొడ్డపాటి వెంకట్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా జిఎఫ్ఎల్ఎన్ ప్రతిభా పరీక్ష



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 24)

మండలంలోని స్థానిక గవర్నమెంట్ హైస్కూల్, జంగంగుంట్ల జడ్పీ హైస్కూల్, తురిమెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం క్లస్టర్ స్థాయి గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసి,న్యూమరసి ప్రతిభా పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు.75 రోజుల జిఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికలు పూర్తయిన సందర్భంగా ఆయా క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు క్లస్టర్ స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించినట్లు ఎంఈఓలు టి అబ్దుల్ సత్తార్, టి శ్రీనివాసులు తెలిపారు. క్లస్టర్ స్థాయి జిఎఫ్ఎల్ఎన్ ప్రతిభా పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేయనున్నట్లు, మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఎంఈవోలు తెలిపారు. జిల్లా స్థాయి జిఎఫ్ఎల్ఎన్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందించనున్నట్లు ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గని వెంకటేశ్వర్లు, మొయినుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 24)

మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 25వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి సుజాత తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు పంచాయతీ సర్పంచులు, జెడ్పిటిసిలు, అలాగే మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని ఆమె తెలిపారు.

## ఉత్తమ సేవ పత్రాన్ని అందుకున్న శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 24)

ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఉన్నత సేవలు అందించిన వారికి ఉత్తమ సేవ పరిష్కార పత్రాలు అందించారు. మంగళవారం పొన్నలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన హెల్త్ సూపర్వైజర్ జి శ్రీనివాసరావుకు ఉత్తమ సేవ పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధిని దేశం నుండి నిర్మూలిద్దాం

**డాక్టర్ రాజేష్**



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 24)

క్షయ వ్యాధిని దేశం నుండి నిర్మూలిద్దామని తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం బద్వేలు ఎన్జీవో హోం నందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మరియు ఎం ఓ టి సి డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ రెండు వారాలు మించి దగ్గు రావడం గళ్ళలో రక్తపడడం చాతిలో నొప్పి ఆయాసం రావడం సాయంకాలం జ్వరం రావడం ఆకలి మందగించడం బరువు తగ్గడం రాత్రిపూట ఉన్నట్టుండి ఒక్కసారిగా చెమటలు పట్టడం గొంతు దగ్గర వాపు వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి కావచ్చు అన్నారు. కావున అలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల్ల పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. గళ్ళ పరీక్షలో వ్యాధికారిక క్రిమి ఉన్నట్లయితే వెంటనే ఆరు నెలల పాటు చికిత్స ప్రారంభిస్తారని అలాగే మందులు ఆరు నెలలు పాటు క్రమం తప్పకుండా ఆశా కార్యకర్తల ద్వారా రోగి ఇంటి వద్దనే మింగిస్తారన్నారు. చికిత్స కాలంలో వ్యాధిగ్రస్తునికి పౌష్టికాహారం కొరకు నెలకు రూ.1000 చొప్పున వారి బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మందులు చికిత్స కాలంలో పూర్తిగా మింగడం వల్ల వ్యాధి నయం అవుతుందని దాని వలన ఎటువంటి భయాందోళన అవసరం లేదన్నారు. వ్యాధిగాస్తుడు మద్యం, పొగాకులాంటి వ్యస నాలకు దూరంగా ఉండాలన్నారు. వ్యాధిగ్రస్తుల ఇంట్లో వారందరికీ గల్ల పరీక్ష చేయించుకోవాలని అలాగే చుట్టుప్రక్కల వారికి గల పరీక్ష చేయించాలన్నారు. ఈ రకంగా వ్యాధిని ముందే గుర్తించడం వలన చికిత్స ప్రారంభించి క్షయ వ్యాధి ఒకరి నుండి మరొకరికి రాకుండా నిర్మూలించవచ్చన్నారు. వ్యాధి ఒక భయంకరమైన అంటువ్యాధి భారతదేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలనలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ప్రజలందరికి క్షయ వ్యాధిపై అవగాహన కలిగి దేశం నుండి క్షయ వ్యాధిని నిర్ణయించడంలో సమాజం ముందు ఉండాలని వారు తెలిపారు, క్షయ వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం క్షయ వ్యాధి నిర్మూలనలో మొదటి భాగంగా గుర్తించాలని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు మరియు చికిత్స గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వైద్యాధికారి డాక్టర్ శరత్చంద్ర సురేంద్ర నగర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, క్షయ వ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్, బ్రహ్మారెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ వెంగయ్య, పిహెచ్‌హెచ్ ఎన్ వెంకటమ్మ, టీబి యూనిట్ సిబ్బంది, ఐసిటిసి సిబ్బంది, గాంధీనగర్ సురేంద్ర నగర్, కోటవీధి పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.